

# నవభూమి

జిల్లా అనుబంధం

08 అక్టోబర్,2024 మంగళవారం పేజీలు:10

www.epaper.navabhoomi.in


## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన

# పరిష్కరించాలి

❑ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, నవభూమి బ్యూరో, అక్టోబర్ 07:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. చింతకాని మండలం అనంతసాగర్



గ్రామానికి చెందిన శీలం లక్ష్మి తన భర్త అనారోగ్య కారణంతో మరణించారని, దళిత బంధు యూనిట్ క్రింద 2022 సెప్టెంబర్ లో గొర్రెల షెడ్డు వేశామని, గొర్రెలు ఇప్పటి వరకు రాలేదని, తనకు గొర్రెలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ,ఎస్సి కార్పొరేషన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రఘునాథపాలెం మండలం వి.వి. పాలేం గ్రామానికి చెందిన కొల్లి ఉపేంద్రయ్య తనకు 2020-21 లో మంజూరు చేసిన ఎస్సి స్వశక్తి యూనిట్ సబ్సిడీ డబ్బులు ఇప్పటి వరకు రాలేదని, ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈడి ఎస్సి కార్పొరేషన్ కు రాస్తూ



అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లు తమకు 5 నెలలుగా జీతాలు పెండింగ్ లో ఉన్నాయని, ప్రస్తుతం కొన్ని పంచాయతీలలో రెండు, మరికొన్నిటీలో ఒక నెల జీతం చెల్లిస్తామని చెప్పారని, మా యందు దయతలచి దసరా లోగా అన్ని నెలల జీతాలు చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ గ్రామంలోని జనరల్ ఫండ్ వివరాలు పరిశీలించి మల్టీ



పర్పస్ వర్కర్ల జీతాలు పూర్తి స్థాయిలో చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వైరా పట్టణం 10వ వార్డు గండగలపాడు కు చెందిన ఎం. సైదులు, తన భార్య రాజ్యలక్ష్మి పుట్టుకతో దివ్యాంగురాలని, గత 13 ఏండ్లుగా నడుం పడిపోయి మంచెంలో ఉంటుందని, తన భార్యకు సదరం సర్టిఫికెట్ అందించాలని దరఖాస్తు చేసుకోగా, డిపిఎం కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతండకు చెందిన డి. ఉపేందర్, సాగర్ పంట కాలువ అప్రోచ్ కెనాల్ ద్వారా రైతుల పొలాలకు నీరు అందించే కాలువను ఇష్టం వచ్చినట్లుగా కబ్జా చేశారని, ఈ



కాలువకు పునర్జీవం కల్పించి నీరు పడే విధంగా చేయగలరని పెద్దతండా గ్రామ ప్రజలు కోరగా, ఈఈ ఇరిగేషన్ శాఖకు రాస్తూ పరిశీలించి నివేదిక రూపొందించి సమర్పించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కోశాధికారిగా జిల్లాలో సేవలు అందించిన వి. సత్యనారాయణ, మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ. దీక్ష రైనా, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య , కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పర్ణశాలలో 'ప్రసాద్' పథకం

❑ పనులు త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్ జితేష్ వి పాటిల్







**కొత్తగూడెం (భద్రాచలం) అక్టోబర్ 7 నవభూమి ప్రతినిధి:** 'ప్రసాద్' పథకం కింద పర్ణశాలలో చేపట్టిన పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు ఆదేశించారు. సోమవారం దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానమును ఆయన సందర్శించారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకొని, సీతమ్మ వారి నార చీరల ప్రదేశము, సీతవాగు సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రసాద్ పథకము ద్వారా చేపట్టిన పనులు తొందరగా పూర్తయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధ చూపాలని,దేవస్థానంకు సంబంధించిన భూములను ఆయన పరిశీలించి, దేవస్థానము చుట్టూ ఉన్న ఖాళీ ప్రదేశంలో భక్తులకు నీడనిచ్చే చెట్లను నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. అలాగే పర్ణశాల దేవస్థానం పక్కనున్న పార్కింగ్ స్థలంలో భక్తులు పార్కింగ్ చేయడానికి, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. అలాగే ఖాళీ ప్రదేశాలలో తులసి వనం ఏర్పాటుచేసి ఔషధ మొక్కలు తులసి, తిప్పతీగ, మల్లేరు, అశ్వగంధ లాంటి ఔషధ గుణానికి సంబంధించిన మొక్కలు పెంచి భక్తులకు తెలిసే విధంగా వాటి యొక్క సమాచారం ప్రదర్శించాలని అన్నారు. ప్రసాద్ పథకం కింద చేపట్టే పనులు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించే విధంగా చేపట్టాలని, అందుకు దేవస్థానం అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, పనులు పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. అనంతరం బొజ్జుగుప్ప, రామచంద్రుని పేట గ్రామాలను సందర్శించి ట్రైబల్ మ్యూజియంను అభివృద్ధి చేయడానికి ట్రైబల్ కు సంబంధించిన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఈ గ్రామాలలో గృహాలు ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం ఉన్న గృహాలు పాతకాలమునకు సంబంధించిన గృహాల మాదిరి ఉన్న, ఇంకా వాటిని పాతకాలపు మట్టితో కట్టిన గృహాల మాదిరి తయారు చేయాలని,ట్రైబల్ మ్యూజియానికి వచ్చే సందర్శకులు ఆకర్షించడానికి మట్టితో కట్టినవి చూడడానికి ఆదివాసి గిరిజనుల యొక్క సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా గృహ నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. అలాగే పాతకాలపు ఎడ్లబండ్లు, గిరిజన రైతులు చేసే వ్యవసాయము పూర్తిగా తాతల కాలం నాటి వ్యవసాయ పద్ధతులు పాటించేలా ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే పంటలు సాగు చేసుకునే గిరిజన రైతులు తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు వచ్చే అంతర పంటలు వేసుకొని లబ్ధి పొందాలని, అందుకు పొలం గట్ల వెంట మరియు ఇంటి వెనక పెరడులో మునగ చెట్లు, జామ చెట్లు, ఇతర ఫలాలకు సంబంధించిన చెట్లు వేసుకుని జీవనోపాధి పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో యాదయ్య, ఎంపీఓ రామకృష్ణ, పర్ణశాల దేవస్థానం పర్యవేక్షకుడు అనిల్ కుమార్, పాల్గొన్నారు.

# ఆదివాసీల అభివృద్దే పోలీసుల లక్ష్యం

❑ ఆదివాసీలకు కనీస సౌకర్యాలు దూరం చేసిన మావోయిస్టులు

❑ ఎస్పి రోహిత్ రాజు ఆరోపణ



**కొత్తగూడెం, చర్ల అక్టోబర్ 7 నవభూమి ప్రతినిధులు:** చర్ల పోలీసుల ఆధ్వర్యంలో చర్ల మండలంలోని బూరుగుపాడులో కొత్తగా నిర్మించిన చేసిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ప్రారంభించారు. మావోయిస్టు ప్రభావిత సరిహద్దు గ్రామమైన బూరుగుపాడులో శిథిలావస్థకు చేరిన గుడిసెలో చదువుకుంటున్న విద్యార్థులు ఇబ్బందులను గమనించిన చర్ల పోలీసులు వెంటనే శాశ్వత పాఠశాల భవనాన్ని నిర్మించారు .పోలీసులు తమ గ్రామానికి చేసిన సహాయాన్ని చూసి గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ కి, పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసి ప్రజలను అభివృద్ధి మార్గంలో ప్రయాణించేలా చేయడమే లక్ష్యంగా చేసుకొని జిల్లా పోలీసులు పనిచేస్తున్నారన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటూ,వారిని కనీస సౌకర్యాలకు దూరం చేస్తూ మావోయిస్టులు తమ స్వార్ధ ప్రయోజనాలకు ఆదివాసీలను ఉపయోగించుకుంటున్నారని అన్నారు.మావోయిస్టు నాయకులు ఆదివాసి ప్రజలకు ఉపయోగపడేలా ఏ చిన్న కార్యక్రమాన్ని కూడా చేపట్టలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కేవలం మావోయిస్టులు తమ పబ్బం గడుపుకోవడానికి మాత్రమే ఆదివాసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ బలవంతంగా మీటింగ్ లకు తీసుకెళ్లి మైనర్లను, యువతీ యువకులను తమ పార్టీలో చేర్చుకుని వారి చేత చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తున్నారని తెలిపారు. నిషేధిత మావోయిస్టులకు ఎవరూ సహకరించవద్దని కోరారు.చర్ల సిఐ రాజు వర్మ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ పాఠశాలకు గ్రామంలోని పిల్లలందరూ ప్రతిరోజూ హాజరయ్యి బాగా చదువుకొని మంచి మంచి ఉద్యోగాలు సాధించే విధంగా గ్రామస్తులంతో బాధ్యతలు తీసుకోవాలని సూచించారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం పాఠశాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన స్కూలు పిల్లలకు నోట్ బుక్స్ ను, స్వీట్స్, పండ్లను పంచారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.సాయి మనోహర్,ఎస్సై ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చర్ల సీఐ రాజువర్మ,ఎస్సై నర్సిరెడ్డి సీఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు వీరస్వామి, పాల్గొన్నారు.







# తల్లాడలో వెంకటరమణ ఏజెన్సీ పెట్రోల్ బంకును ప్రారంభించిన డాక్టర్ మట్టా దయానంద్



**తల్లాడ, నవభూమి, అక్టోబర్ 7:** తల్లాడ గ్రామంలో ఖమ్మం వెళ్లే రోడ్ లో ఉన్న వెంకటరమణా ఏజెన్సీ పెట్రోల్ బంకును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మంగళవారం ప్రారంభించారు తలాడ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన వేమిరెడ్డి దైత రామ్ రెడ్డి ఆధ్వర్యంలో బంకును ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్ అందించి వారి మనల్ని పొందాలని సూచించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల్ రాము కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, దగ్గలరఘుపతి రెడ్డి, మారెళ్ళ మల్లికార్జున రావు ,మాజీ ఎంపీటీసీ తల జోసెఫ్ నీలాద్రి బోర్డు డైరెక్టర్ రామ్ లక్ష్మణ్, దీవెల కృష్ణయ్య, కదికిరణ్, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి, జి ఆర్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బుల్లెట్ బైక్‌ల సైలెన్సర్లు మార్చి నడిపితే కఠిన చర్యలు

## నెంబర్ ప్లేట్లు లేకుంటే వాహనాలు స్వాధీనం: డిఎస్పీ రహ్మాన్




**కొత్తగూడెం అక్టోబర్ 7 నవభూమి ప్రతినిధి:** బుల్లెట్ బైక్స్ సైలెన్సర్లు మార్చి వింత శబ్దాలు వచ్చే సైలెన్సర్లు అమర్చి శబ్ద కాలుష్యం సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం డి ఎస్పీ హెచ్చరించారు. స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఆయన సోమవారం ట్రాఫిక్ ప్రత్యేక డ్రైవ్ సందర్భముగా విలేఖర్లతో మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలమేరకు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా ఆమలు చేస్తున్నామని, ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. 100 బుల్లెట్ వాహనాల కాలుష్యం సృష్టించే సైలెన్సర్లు తొలగించినట్లు తెలిపారు. నెంబర్ ప్లేట్ లేకుండా తిరిగే వాహనాలు సీజ్ చేస్తున్నామని రవాణా శాఖ ద్వారా వాటి పై చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి చైన్ స్నాచింగ్, చోర్లు, దారి దోపిడీలు, గంజాయి రవాణా చేసే ప్రమాదం ఉందన్నారు. నేరాలు అరికట్టేందుకు ఈ వాహనాలపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ట్రాఫిక్ ఎస్సై నరేష్ పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**పాపన్నపేట-నవభూమి:** మనస్తాపంతో పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొడుపాకలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...గ్రామానికి చెందిన బూసనెల్లి విఠల్(66)గత రెండేళ్ల నుండి మద్యానికి బానిసగా మారి మద్యం మత్తులో కుటుంబీకులతో గొడవ పడుతున్నాడు. ఆదివారం రాత్రి సమయంలో మద్యం త్రాగి వచ్చాడు.మద్యం మత్తులో మళ్ళీ గొడవ పడుతుండగా కుటుంబీకులు వద్దని నచ్చజెప్పారు.దీంతో మనస్తాపానికి గురైన విఠల్ అర్ధరాత్రి సమయంలో పురుగు మందు తాగి అవస్థ పడుతుండగా కుటుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు.

# ప్రయాణికుల ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తున్న టిజిఆర్‌టిసి

**ఇల్లెందు అక్టోబర్ 7 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఆర్‌టిసి) రవాణా సేవల పరంగా మరింత మెరుగైన పనితీరు ప్రదర్శిస్తోంది. ఈ క్రమంలో సంస్థ ఎండీ సజ్జనార్, హెడ్‌క్వార్టర్స్ అధికారులు సమస్యలపై సత్వర చర్య తీసుకోవడంతో ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులకు, సూచనలకు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటూ, రవాణా వ్యవస్థలో నాణ్యతకు పెద్ద పీట వేస్తున్నారు. ప్రస్తుతం ప్రయాణికుల నుండి ఎక్కువగా వచ్చే ఫిర్యాదుల్లో బస్సులు నిర్ణీత సమయానికి ముందే చేరుకోవడం, మహిళలు సహా ప్రయాణికులను పట్టించుకోకుండా, నిర్దేశిత బస్‌స్టాప్‌ల వద్ద ఆపకుండా వెళ్లిపోవడం వంటి అంశాలు ఉన్నాయి. ఈ సమస్యలను బాధితులు అధికారుల దృష్టికి తీసుకురాగానే, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించడం ప్రారంభించారు. డ్రైవర్లు, కండక్టర్ల నిర్లక్ష్యానికి సంబంధించి వచ్చిన ఫిర్యాదులకు తగిన చర్యలు తీసుకుంటున్నారు.

ఈ క్రమంలోనే ముఖ్యంగా మహిళా ప్రయాణికుల కోసం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయంగా మారాయి. బస్సులు ముందస్తుగా వచ్చి, మహిళలు, ఇతర ప్రయాణికులు ఉన్నా, ఆపకుండా వెళ్లిపోతున్న డ్రైవర్లపై ప్రయాణికులు ఫిర్యాదు చేయగానే, అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నారు. ఇది ఆర్టీసీపై ప్రయాణికుల విశ్వాసాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తోంది. రవాణా సంస్థపై ప్రజలకు సానుకూల భావన రావడం ఇదే కారణం.

**వరంగల్ 1 డిపో డ్రైవర్ పై చర్యలు:**

ఈ నెల 5వ తేదీన వరంగల్ -1 డిపో కు చెందిన ఆర్టీసీ బస్సు (బస్సు నెంబర్ 6309) హన్మకొండ నుండి భద్రాచలం వెళ్తూ ఉదయం ఎనిమిదిన్నర సమయంలో ఇల్లెందు మండలం ముకుందాపురం వద్ద మహిళా ప్రయాణికురాలు చేయి ఎత్తినా ఆపకుండా వెళ్ళారు. వెంటనే ఆ ప్రయాణికురాలు ఎక్స్ ద్వారా ఆర్టీసీ ఎండీ కి, ఆర్టీసీ హెడ్ క్వార్టర్స్ కు పిర్యాదు చేయగా వెంటనే స్పందించడం పట్ల ప్రయాణికుల్లో ఆర్టీసీ పట్ల విశ్వాసం పెరిగింది.

**సమయ పాలనపై దృష్టి:**

ప్రయాణికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో సమయపాలన లేకపోవడమన్నది ఒకటి. బస్సులు నిర్దేశిత సమయానికి రాకపోవడం లేదా ముందుగానే రావడం వంటి సమస్యలు తరచూ వినిపిస్తాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి సంస్థ అధికారుల తక్షణ స్పందన కీలకమైందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. డిపోల నుండి బస్సులు నిర్దేశిత సమయానికి బయలుదేరడం, నిర్ణీత బస్‌స్టాప్‌లలో ఆపి ప్రయాణికులను ఎక్కించుకోవడం వంటి అంశాలపై అధికారులు డ్రైవర్లకు, కండక్టర్లకు కఠిన ఆదేశాలు జారీ చేస్తున్నారు. సమయపాలనతో పాటు బస్సులను నిర్దేశిత బస్‌స్టాప్‌లలో ఆపకపోవడం గురించి కూడా పలు ఫిర్యాదులు అందాయి. పలు ప్రాంతాల్లో డ్రైవర్లు బస్సులను బస్‌స్టాప్‌కు ముందే ఆపడం లేదా బస్‌స్టాప్‌లో ఆపకపోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులను గుర్తించి చర్యలు తీసుకుంటున్న టిజిఆర్‌టిసి యాజమాన్యం అభినందనీయమైన పని చేస్తోంది.

**ప్రయాణికుల గౌరవం - కీలకమైన అంశం:**

ఆర్టీసీకి సంబంధించిన మరో ప్రధాన అంశం ప్రయాణికుల గౌరవం. డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణికులతో గౌరవంగా ప్రవర్తించడం తప్పనిసరి. ఇటీవలి కాలంలో ప్రయాణికుల నుంచి వచ్చే ఫిర్యాదుల్లో కొంతమంది డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణికులతో సరిగా ప్రవర్తించడం లేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు డ్రైవర్లకు, కండక్టర్లకు మార్గదర్శకాలు జారీ చేసి ప్రయాణికుల పట్ల మరింత శ్రద్ధతో, గౌరవంతో ప్రవర్తించాలని సూచించారు.ఆర్టీసీ సేవల పరంగా సకాలంలో ప్రయాణికుల ఫిర్యాదులకు స్పందిస్తూ, బస్సులను నిర్ణీత బస్‌స్టాప్‌లలో ఆపడం, సమయపాలన పాటించడం, ప్రయాణికుల పట్ల గౌరవంగా మెలగడం వంటి విషయాలలో తీసుకుంటున్న చర్యలు మరింత అభివృద్ధికి దారితీస్తాయని ఆశిస్తున్నారు.

**ఆర్టీసీకి మరింత అభివృద్ధి:**

ఆర్టీసీ సేవలను మరింత మెరుగుపరిచే దిశగా అధికారులు కృషి చేస్తున్నారు. ప్రజల అవసరాలకు



అనుగుణంగా మరింత విస్తృతమైన సేవలను అందించాలని, రవాణా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని టిజిఆర్‌టిసి అధికారులకు పలు సూచనలు అందుతున్నాయి. సమయపాలన, నిష్పాక్షికంగా సేవలు అందించడం, డ్రైవర్లు, కండక్టర్లు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించడం తదితర అంశాలు ఆర్టీసీ సేవలను మరింత ప్రజోపయోగంగా మార్చేందుకు దోహదపడతాయి.

అధికారుల సత్వర స్పందన, ప్రయాణికుల సమస్యలను పరిష్కరించే విధానాలు ఆర్టీసీపై విశ్వాసం పెంచడంలో సహకరించాయి. ఇటువంటి చర్యలు ఎల్లప్పుడూ కొనసాగుతూ, రవాణా వ్యవస్థ మరింత అభివృద్ధి చెందాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

**స్కూల్ పిల్లల పట్ల కనికరం చూపాలి:**

కాగా ఖమ్మం డిపో కు చెందిన ఆర్టీసీ బస్సు వయా గార్ల మీదుగా ఇల్లెందు, తిరిగి ఇల్లెందు నుండి వయా గార్ల మీదుగా ఖమ్మం తిరుగుతుంది. ఈ బస్సు కు ఎక్కువగా పాఠశాల విద్యార్థులు బస్సు పాస్ తో ఎక్కుతుంటారు. ఈ బస్సు డ్రైవర్ పిల్లలు ఎక్కుతుంటే బస్సు ను కదిలించడం, బస్సెక్కిన పిల్లలను కండక్టర్ దుర్భాషలాడటం, స్టేజీ వద్ద పిల్లలు ఉన్నా బస్సు ఆపకుండా వెళ్తుంటారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో కూడా అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# లేళ్ల వెంకట రెడ్డికి ఆప్తుల అభినందనల వెల్లువ

**జూలూరుపాడు,అక్టోబర్ 07 (నవభూమి ప్రతినిధి)-** భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకట్ రెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎంపికైన సందర్భంగా సోమవారం పలువురు మర్యాదపూర్వకంగా కలిసి అభినందలు తెలియజేశారు. ఆయన ఆప్తులు, రక్త సంబంధీకులు ఆయన సోదరులు,సోదరుల కుమారులు లేళ్ల రామి రెడ్డి,గోపాల్ రెడ్డి, అప్పిరెడ్డి,నవీన్ రెడ్డి,శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు కోటేరు సత్యం పాల్గొన్నారు.





**మండల కాంగ్రెస్ నాయకుల అభినందనలు**

కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి ని మండల కేంద్రం నందు సోమవారం మర్యద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదావత్ రమేష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొదుమూరి కోటేశ్వరరావు,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్,ఎస్టీ సెల్ కార్యదర్శి గూగులోత్ శ్రీనివాసరావు,ధర్మరాజుల సత్యనారాయణ, భుక్యా అమృనాయక్, నిమ్మటూరి కనకయ్య,పూరేటి తిరుపతిరావు, ధర్మరాజుల వెంకటనారాయణ, అజ్మీరా రాంబాబు, మాలోత్ స్వామి,సట్టు నరసింహారావు, నరుకుల ఆదినారాయణ,బదావత్ చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# నా ప్రాణ స్నేహితుడా.. నీకు చావు లేదురా..!



**బూర్గంపాడు అక్టోబర్ 7 నవభూమి:** దేహాలు వేరైనా మన స్నేహబంధం ఒకటే రా..! మా మధ్య నువ్వు లేకపోయినా నీ స్మృతులు చిరస్మరణీయం, స్నేహానికి చావు లేదురా మిత్రమా, నిజమైన స్నేహితుడు విడవక ప్రేమిస్తాడు....., భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో మొరంపల్లి బంజర్ లో ఇటీవల కాలంలో తమ స్నేహితుడు కానరాని లోకాలకు వెళ్లిన వార్త విన్న స్నేహితులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. తమతో సరదాగా గడిపే తను లేడు అనే వార్తను జీర్ణించుకోలేకపోతున్నారు. నువ్వు మామధ్య భౌతికంగా లేకపోయినా ఎప్పుడు మామధ్యనే ఉన్నావు, ఉంటావు. తమ మిత్రుడు చనిపోయినను తన అవయవాలు ఇతరులకు దానం చేయటం ద్వారా ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపాడు. ఆనాటి నుండి ఈనాటి వరకు తమ మిత్రుడు తనతోనే ఉన్నాడని స్నేహితులు జీవనం కొనసాగిస్తున్నారు. సోమవారం తమ మిత్రుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ నికట్ చేసి తనకు తినిపించామని ప్రతి పుట్టినరోజున స్నేహితుడిని గుర్తు చేసుకుఒకే కడుపులో పుట్టకపోయినా అనుబంధంగా రూపుదిద్దుకొని కలిసిన సమయము నుండి కడదాకా నిర్మించేది స్నేహమే అని జీవితములో కోట్లు సంపాదించిన కలగని ఆనందం ఒక మంచి మిత్రుడుని పొందుకున్నప్పుడు కలుగుతుంది అని తమ స్నేహితుడు గుర్తుచేస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. నీ మంచితనము నీస్నేహము నీవుమాతో గడిపిన సమయం ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటూ ఉంటాం మీస్నేహితులు

# ఏన్కూరు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రఫీ




**ఏనుకూరు, నవభూమి, అక్టోబర్ 7:** ఏన్కూర్ ఎస్సైగా రఫీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు ఏన్కూరు మండల నూతన ఎస్సైగా రఫీ బాధ్యతలు తీసుకున్నారు . సాధారణ బదిలీలో భాగంగా ఇక్కడ ఎస్సైగా ఉన్న బాదావత్ రవి ఖమ్మం వెళ్లగా ఖమ్మం టూ టౌన్ లో పనిచేసినటువంటి రఫీ ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా వచ్చిన ఎస్ఐ రఫీకి పోలీస్ స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూస్తామన్నారు.

# కారేపల్లి శివాలయంలో అన్నదానం

**కారేపల్లి, నవభూమి అక్టోబర్ 7:** కారేపల్లిలోని శివాలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నవరాత్రిఉత్సవాలలో భాగంగా అమ్మవారిని శాకాంభరిగా అలంకరించిన వివిధ రకాల కూరగాయలను అన్నదానంలో వాడారు. అర్చకులు నాగసాయి శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని అన్నపూర్ణదేవిగా అలంకరించారు. అన్నదాన కార్యక్రమంలో మేదరి వీరప్రతాఫ్, సురేష్‌బూబ్, మంజుల, యర్ర నర్సింహరావు గుప్తా, సూర్యదేవర వెంకటేశ్వర్లు, చిన్ని ప్రవీణ్, వడ్డె సాయికిరణ్, ఓరుగంటి రాజు, గుడెల్లి శ్రీనివాస్, చౌడారపు రమేష్, పిల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించండి

■ అదనపు కలెక్టర్ వేణుగోపాల్





**కొత్తగూడెం అక్టోబర్ 7 నవభూమి ప్రతినిధి:** ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు..

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు**

కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడిచే మూక మామిడి పామ్ ఆయిల్ఫీడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సంస్థ వారు తమ సంస్థలో 612 మంది రైతులు సభ్యులుగా ఉన్నారని, గత మూడు సంవత్సరాలుగా రైతులకు కావలసిన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు తక్కువ ధరలకు విక్రయిస్తూ సేవలో అందిస్తున్నామని, తమ సంస్థకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పౌరసరఫరాల శాఖకు ఎండార్స్ చేశారు.

ఆళ్లపల్లి మండలం అనంతోగు గ్రామం లోని వగబోయిన బాలయ్య అనే రైతు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వచ్చిన వరదల కారణంగా రైతు భూమిలో వేసిన ఇసుకమేటలను తొలగింపుకు అనుమతి కొరకు చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఆళ్లపల్లి తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు

దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కనితి నారాయణ అనే రైతు ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ జమ కాలేదని దయచేసి రుణమాఫీ వర్తింపజేయాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం లీడ్ బ్యాంక్ మేనేజర్ కు ఎండార్స్ చేశారు.

చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ లో నివాసం ఉంటున్న రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి దేగల తిరుపతి మణుగూరు మండలం సమితి సింగారం గ్రామంలో 3-1-357/2 అను నెంబరు గల ఇల్లు 2002లో గ్రోసియా బేగం అనే వ్యక్తి దగ్గర నుండి కొనుగోలు చేసిన ఇల్లును మర్రి ప్రవీణ్ కుమార్ రాజ్ అనే వ్యక్తి ఆక్రమించుకున్నాడని దర్యాప్తు చేపట్టి తమ ఇంటిని ఇప్పించగలరని చేసిన దరఖాస్తును తగు చర్యల నిమిత్తం డి.ఎస్.పి కి ఎండార్స్ చేశారు

అశ్వాపురం మండలం రామవరం గ్రామంలో నివాసం ఉంటున్న గోగ్గల భద్రమ్మ నా భర్త అయినటువంటి గోగ్గల గాదెయ్య 2021 సంవత్సరంలో మరణించాడని అనేక సార్లు వితంతు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ మంజూరు కాలేదని, దయచేసి తక్షణమే పింఛన్ మంజూరు చేయవలసిందిగా చేసిన దరఖాస్తును డి ఆర్ డి ఓ కు ఎండార్స్ చేశారు.

# మేడే కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రముఖ కాంగ్రెస్ నేతలు ఇంగువ రమేష్, కిషోర్‌లు

**బూర్గంపాడు అక్టోబర్ 7 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మేడే కాలనీలో బతుకమ్మ వేడుకల సందర్భంగా కమిటీ వారు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రముఖ కాంగ్రెస్ నేతలు ఇంగువ రమేష్ మరియు గుగులోతు కిషోర్ నాయక్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కల్లా అన్నదానం గొప్పదని అటువంటి కార్యక్రమాన్ని మేడే కాలనీ బతుకమ్మ నిర్వహణ కమిటీ సభ్యులు ఏర్పాటు చేయటం ఆనందించ తగిన విషయమని కొనియాడారు మహిళలు ఇంటి పనులతో బిజీగా ఉంటున్న తరుణంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించడం తెలుగింటి ఆడపడుచుల పండుగని అన్నారు. ఆడపడుచులు ఏ కార్యక్రమాలు చేసిన తమ సాహయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని తెలిపారు. బతుకమ్మ వేడుకలు కులాలకు ,మతాలకు అతీతంగా చిన్న, పెద్ద తేడా లేకుండా నిర్వహించుకునే పండుగ అని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వడ్డించటం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడే కాలనీ బతుకమ్మ కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే పండుగ, బతుకమ్మ పండుగ

■ తెలంగాణ పిసిసి ఎన్నారై కాంగ్రెస్ సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి.

**తిరుమలాయపాలెం నవభూమి అక్టోబర్ 7-** తెలంగాణ సాంస్కృతిక వైభవమును చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ అని తెలంగాణ పిసిసి ఎన్నారై కాంగ్రెస్ సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ పూల పండుగ ఖ్యాతి ఖండాంతరాలు దాటింది.బతుకమ్మ పండుగ ప్రాశస్త్యాన్ని, పండుగలోని పరమార్థాన్ని అమెరికాలో పలు రాష్ట్రాలు.తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగ ఖ్యాతి ఖండాంతరాలను దాటిందన్నారు. తాజాగా అమెరికాలోని పలు రాష్ట్రాలు బతుకమ్మ పండుగకు అధికారిక గుర్తింపునిచ్చాయి. ఇప్పటికే పలు దేశాల్లో తెలంగాణ ఆడపడుచులు అంగరంగ వైభవంగా బతుకమ్మ ఆడుతున్న విషయం విధితమే.తాజాగా అమెరికా రాష్ట్రమేనా చార్లెట్టే రాలేహ్ నగరంలో తెలుగు అసోసియేషన్ తెలంగాణ పిసిసి ఎన్నారై కాంగ్రెస్ సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలోఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.గత కొంత కాలంగా తెలంగాణ బతుకమ్మకు ఖండాంతరాల్లో గుర్తింపు తెచ్చేందుకు పిసిసి ఎన్నారై కాంగ్రెస్ సెల్ కన్వీనర్ యల్మారెడ్డి కృషి చేస్తున్నారు.



# ఎంఆర్పీ మెసెంజర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రుద్రగిరి



**ఏనుకూరు, నవభూమి, అక్టోబర్ 7 :** మెసెంజర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చింతనబోయిన రుద్రగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం హైదరాబాద్ ఉప్పల్లో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏనుకూరు మండలంలో ఎంఆర్సి లో మెసెంజర్ గా గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ ఎంతో చురుగ్గా యూనియన్ తరపున పనిచేస్తుండటంపై చింతనబోయిన రుద్రగిరిని రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఇస్మాయిల్ ,కోశాధికారి ఉపేందర్ , ఖమ్మం జిల్లా మెసెంజర్స్ ముఖ్య సలహాదారు సురేష్ (డీఈఓ ఆఫీస్) జంగయ్య రుద్రగిరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

# పాఠశాల భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి



**ఏనుకూరు, నవభూమి, అక్టోబర్ 7:** మండల పరిధిలోని లింగన్నపేట పంచాయతీలో గల ఇందిరానగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఈ మేరకు ఆ పాఠశాల హెడ్మాస్టర్ కిరణ్ తో కలిసి సోమవారం తాసిల్దార్ వినతిపత్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల భవనం దెబ్బతినడంతో అమ్మ ఆదర్శ పాఠశాలలో మరమ్మత్తులలో భాగంగా పాఠశాల స్లాబు తొలగించారు. నిర్మాణాన్ని చేపడతామని చెప్పినప్పటికీ ఇంతవరకు దాని గురించి ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వస్తే విద్యార్థులు అంతా ఇంటికి రావాల్సిందే తప్ప అక్కడ ప్రత్యామ్నాయ గదులు ఏమీ లేవని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఏసోబు, వెంకులు, రామారావు ,వెంకటేశ్వర్లు, నారాయణ తదితరులు పాల్గొన్నారు

# చిత్తలూరికి మాతృవియోగం



**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 7 :** చిత్తలూరు తంబి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమ అధ్యక్షురాలు, టీఎస్ పి ఆర్ టి యు రాష్ట్ర నేత చిత్తలూరు ప్రసాద్ మాతృమూర్తి చిత్తలూరు వీరమ్మ అనారోగ్య తో సోమవారం మరణించారు. నేతాజీ రోడ్ లో ఉన్న చిత్తలూరు రాజ వీర టవర్స్ నందు చిత్తలూరి వీరమ్మ భౌతిక కాయాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు అలవల కరుణాకర్ , పింగిలి సామెల్, టి.ఎస్.పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్ రియాజుద్దీన్, జిల్లా కార్యదర్శి దారా ఏసురత్నం, పట్టణంలోని వివిధ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు పి. ఎల్ ప్రసాద్, గాది రెడ్డి సుబ్బారెడ్డి, పెనుగొండ రమేష్, తేలూరి ఆడమ్స్, రామకృష్ణ, వనమా రెడ్డి సాగర్, జొన్నలగడ్డ రాజు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వడ్డెర సంఘ నాయకులు, తెలంగాణ రాష్ట్ర సాధన జేఏసీ నాయకులు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఆయిల్ పామ్ రైతుల పెండింగ్ సబ్సిడి చెల్లించాలి

■ జిల్లా కలెక్టర్‌కు రైతు సంఘం వినతి



**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 7 :** దేశీయంగా వంట నూనెల ఉత్పత్తిని పెంచుకునేందుకు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సాగు ప్రోత్సాహకాలను ఉద్యాన శాఖ అధికారులు కొర్రీలతో నిలిపివేస్తున్నారని తెలంగాణ ఆయిల్ ఫెడ్ అశ్వరావుపేట జోనల్ ఆయిల్ ఫామ్ గ్రోవర్ సొసైటీ అధ్యక్షులు తుంబురు ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. గ్రీవెన్స్ డే సందర్భంగా ఖమ్మం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ ను రైతు సంఘం నాయకులు స్వయంగా కలిశారు. మొక్కలు నాటిన మొదటి నాలుగు సంవత్సరాలు వాటిని క్రమ పద్ధతిలో పెంచేందుకు అవసరమైన ఆర్థిక భారం రైతులకు లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై ఎరువులు ఇస్తూ వస్తోంది. రైతులు పామాయిల్ మొక్కలు నాటిన మొదటి మూడు సంవత్సరాలు స్వల్ప కాల వ్యవధి అంతర పంటలను సాగు చేస్తుంటారు. అధికారులు ఫీల్డ్ విజిట్ కు వచ్చిన సమయంలో అంతర పంటలైన మొక్కజొన్న, పత్తి, కూరగాయలు ఆయిల్ ఫామ్ మొక్కలకన్నా ఎత్తు పెరగడంతో ఫోటోలలో అవి కనిపించడం లేదన్నారు. ఈ కారణాలు సాకుగా చూపి సబ్సిడీ ఇవ్వడం లేదని రైతులు కలెక్టర్ డిస్టిక్ తీసుకువెళ్లారు. 2021-22 లో మొక్కలు నాటిన రైతుల్లో కొద్ది మందికి మాత్రమే సబ్సిడీ ఇవ్వటం జరిగిందన్నారు. ఎక్కువ మంది రైతులకు మొక్కలు నాటి నాలుగో సంవత్సరం లోకి అడుగు పెడుతున్నా సబ్సిడీ ఇవ్వకపోవడం సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందని వారు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సాగు రైతులకు సబ్సిడీ ఇచ్చేందుకు రూ.36 కోట్లు విడుదల చేసినప్పటికీ రైతులకు అందించడం లేదన్నారు. అందువల్ల సాగుకు రైతులు విముఖత చూపుతున్నారన్నారు. కొంతమంది అధికారులు చేతివాటం ప్రదర్శించి అక్రమాలకు పాల్పడుతున్నారని రైతులు ఆరోపించారు. ఈ మూడేళ్లకు సంబంధించిన ఆయిల్ ఫామ్ సబ్సిడీ వ్యవహారంలో సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు పాల్పడి విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు దీని పై కలెక్టర్ జిల్లా డి హెచ్ ఎస్ ఓ మధుసూదన్ పిలిచి అంతర పంట పేరు తో రైతును సబ్సిడీ కి దూరం చేయవద్దన్నారు. ఆయిల్ పామ్ సాగు ను ప్రమోట్ చేయడానికి సబ్సిడీ ఇస్తున్నామన్నారు. అంతర పంటలు స్వల్ప కాల వ్యవధి కలిగి ఉంటాయన్నారు. ఫిల్డ్ విజిట్ 360 రోజుల్లో ఒక సారి వెళతారని అప్పుడు అంతర పంట ఉందని సబ్సిడి కోత పెట్టడం సరి కాదన్నారు. 2021 నుండీ ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న 400 మంది రైతుల కోసం కోటి రూపాయల ఏరియర్స్ రిలీజ్ కోసం ఫైనాన్స్ కు లెటర్ పంపామని వచ్చిన వెంటనే రైతుల ఖాతా లలో జమ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ మొదటి ప్రాధాన్యం ఆయిల్ పామ్ అన్నారు.ఇప్పుడు ధర కూడా పెరిగిందని ఎక్కువ మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టాలి అంటే ఇంకా ఏమి చేయాలో సూచనలు ఇవ్వ మని కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ అడిగారని రైతు సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, అధికారులు మొక్కలు నాటింపచేయడానికి చూపిన చొరవ, నాటిన తరువాత రైతు కు సమస్య వచ్చినప్పుడు చూపుట లేదన్నారు. అవగాహన కల్పించి, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలకు సబ్సిడీ, ఇతర ప్రోత్సాహకాలు సక్రమంగా ఇవ్వాలన్నారు. రైతు సదస్సులు నిర్వహించి,రైతుకు భరోసా కల్పిస్తే ఆయిల్ పామ్ సాగు చేందుకు రైతులు ముందుకు వస్తారన్నారు. ఆయిల్ పామ్ రైతుల కు సీనియర్ ఆయిల్ పామ్ రైతుల అనుభవాలను, అధికారులతో సాగుపై శిక్షణ ఇప్పిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారన్నారు.కొత్త గా సాగు చేయడానికి ముందుకు వచ్చిన రైతులకు సత్తుపల్లి,అశ్వారావుపేట తీసుకు వెళ్లి అవగాహన కల్పించి వారి చేత మొక్కలు నాటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ఆయిల్ పామ్ పై కలెక్టర్ కు ఉన్న అవగాహన, ఇచ్చిన ప్రాధన్యత చూసి ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ రైతుల సొసైటీ అధ్యక్షుడు మహేశ్వర రెడ్డి, డి లాలు ,మధుసూదన్ రెడ్డి,వై అప్పారావు పాల్గొన్నారు

# సంక్షేమ శాఖల వసతి గృహాలకు సంబంధించి నివేదికలు సమర్పించాలి

- సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలి
- ఉపముఖ్యమంత్రి సమీక్ష, సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల శంఖుస్థాపన లపై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం,కలెక్టరేట్, నవభూమి, అక్టోబర్ 7:** మంగళవారం ఉపముఖ్యమంత్రి సమీక్ష కు, ఈనెల 11న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాల శంఖుస్థాపన కార్యక్రమాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ అధికారులతో ఉపముఖ్యమంత్రి సమీక్షపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మంగళవారం ఉపముఖ్యమంత్రి సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై సమీక్ష నిర్వహించనున్నారని, నివేదికలు సిద్ధంచేసి సమర్పించాలని అన్నారు. అన్ని సంక్షేమ శాఖలకు సంబంధించి ఒకే ఫార్మాట్ లో నివేదిక ఉండాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఎన్ని వసతి గృహాలు ఉన్నవి, ఏ ఏ ప్రదేశాల్లో ఉన్నవి, స్వంత భవనమా, అద్దె భవనామా, సమస్యలు



సంగ్రహంగా పొందుపర్చుతూ నివేదికలు సిద్ధం చేయాలన్నారు. ఈ నెల 9న డిఎస్సి ఉద్యోగ నియామకపత్రాలను హైదరాబాద్ లో సీఎం చేతుల మీదుగా అందుకోవడానికి జిల్లా నుండి ఎంపికయిన వారిని హైదరాబాద్ తీసుకొని వెళుటకు బస్సుల ఏర్పాటుకు కార్యాచరణ చేయాలన్నారు. 500 మందికి పైగా ఎంపికయిన వారు జిల్లా నుండి ఉన్నందున తదనుగునంగా బస్సుల ఏర్పాటు ఉండాలన్నారు. ఈ నెల 11న జిల్లాలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ శంఖుస్థాపనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. పాఠశాల చుట్టుప్రక్కల గ్రామాల నుండి విద్యార్థుల సమీకరణ చేయాలని, విద్యార్థులు యూనిఫామ్ లో హాజరయ్యేలా చూడాలని అన్నారు. పాఠశాల చుట్టుప్రక్కల గ్రామాల్లో పాఠశాలకు సంబంధించి వివరాలతో చక్కటి ఫ్లెక్సీ తయారుచేసి ప్రదర్శించాలన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల కు సంబంధించి సదుపాయాలు, ఉపాధ్యాయులు, మెరుగైన విద్య, సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటుచేసి, చర్చ జరగాలన్నారు. దళితబంధు గ్రౌండింగ్ యూనిట్లలో దారిమళ్ళిన యూనిట్ల విషయమై తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలన్నారు. దారిమళ్లిన యూనిట్ వివరాలు, లబ్దిదారుడు, యూనిట్ ఇప్పుడున్న వారి వివరాలు, తీసుకున్న చర్యలపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ శ్రేష్ఠ, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి/ఇంచార్జ్ మైనారిటీ సంక్షేమ అధికారి సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఇంచార్జ్ ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వానరాలపై విషప్రయోగం: కఠిన చర్యలు తీసుకోవాలి

### బిజెపి నేతల డిమాండ్




**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 7 :** మండల పరిధిలోని కిష్టారం వై జంక్షన్ దగ్గర లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం సమీపంలో పదుల సంఖ్యలో వానరాలు అనుమానాస్పద స్థితిలో సోమవారం మరణించాయని బిజెపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు, బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆచంట నాగస్వామి తెలిపారు . మరణించిన వానరాలను లారీ ఆఫీస్ లో పనిచేసే సైదులు గుట్టుచప్పుడు కాకుండా పూడ్చిపెట్టాడన్నారు. కిష్టారం గ్రామ పంచాయతీ సిబ్బంది విషయం బయటకు రాకుండా పరిసరాలను శుభ్రపరిచారన్నారు. విషయం తెలిసి బీజేపీ నాయకులు సంఘటనా స్థలాన్ని చుట్టుపక్కల ప్రాంతాల్లో విగతజీవులుగా పడివున్న వానరాలు చూసి చలించిపోయారు. ఈ సందర్భంగా నంబూరి మాట్లాడుతూ ఇంతపెద్ద సంఖ్యలో వానరాలపై విషప్రయోగం జరగటం నీచమైన హేయమైన చర్య అన్నారు. విషాహారం వందల సంఖ్యలో వానరాలు తిన్నాయన్నారు. వెంటనే వాటికి విరుగుడు మందులు వేయాలని వెటర్నరీ డిపార్ట్మెంట్ ను డిమాండ్ చేశారు. సంఘటనా స్థలం నుంచే జిల్లా అటవీ అధికారితో ఫోన్ ద్వారా సమాచారం తెలిపారు. దీనికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, నియోజకవర్గ కన్వీనర్ భస్కర్ని వీరం రాజు, మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, మందా శివా, మెరుగు శేషగిరి రావు, గణేష్ గౌడ్ పాల్గొన్నారు.

# భక్తులకు శ్రీ మంగళ గౌరీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు , ఘనంగా చండీహోమం



**పాల్వంచ అక్టోబర్ 7 నవభూమి ప్రతినిధి:** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పాల్వంచ పట్టణంలోని గట్టాయిగూడెం లోగల ఆదర్శనగర్ కాలనీలో సోమవారం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కనకదుర్గ అమ్మవారి మండపంలో చండీ హోమం నిర్వహించారు. ఈ చండీహోమంలో మహిళలు, భక్తులు అధికసంఖ్య పాల్గొన్నారు. శ్రీ మంగళ గౌరీ దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు నగేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్విరాముగా కొనసాగుతుందని, రోజుకు వేయి మందికి పైగా భక్తులకు అన్నప్రసాదం లో పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ సీజ్



**ములకలపల్లి అక్టోబర్ 7 నవభూమి:** ములకలపల్లి మండలంలో వీకే రామవరం పంచాయితీ వాగులో నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నటువంటి టిప్పర్ లారీని పట్టుకొని కేస్ నమోదు చేసిన ములకలపల్లి స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్.పోలీసులు సోమవారం నాడు ఉదయం పూట ఇసుక అక్రమంగా తరలిస్తున్న లారీ టిప్పర్ ను పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుకున్నారు.వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అగ్రదేశం అండతోనే పాలస్తీనాపై మారణకాండ

- ఇజ్రాయిల్ అమానుష, హత్యాకాండపై ప్రపంచదేశాలు స్పందించాలి
- గాజాలో జరుగుతున్న మారణహెూమంపై కేంద్రం వైఖరేంటి..?
- వామపక్షాల జిల్లా నేతలు
- సిపిఐ, సిపిఎం,ఎమ్మెల్ పార్టీల ఆధ్వర్యంలో నిరసన






**కొత్తగూడెం అక్టోబర్ 7 నవభూమి ప్రతినిధి :** అగ్రదేశం అమెరికా అండతోనే పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణహెూమం సృష్టిస్తోందని, దీనిపై ప్రపంచదేశాలు స్పందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా నాయకులు ఏజే రమేష్, సిపిఐ (ఎంఎల్) చంద్రన్నవర్గం జిల్లా నాయకులు బానోత్ ఊక్లా, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు గోపాలరావు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులూ గౌని నాగేశ్వరరావు అన్నారు. ఇజ్రాయిల్ దుశ్చర్యల నిరసిస్తూ, పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతూ జాతీయ వామపక్ష పార్టీల పిలుపుమేరకు సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నుంచి బస్టాండు సెంటర్ మీదుగా రైల్వే స్టేషన్ సెంటర్ వరకు సంఘీభావ, నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాలస్తీనా ప్రజలపై అత్యంత క్రూరత్వంగా, కిరాతకంగా ఇజ్రాయిల్ దాడులకు పాల్పడుతోందని, ఏడాది కాలంగా ఈ మరణహెూమం జరుగుతున్నా ప్రపంచదేశాలు నోరుమెదపకుండా అమెరికాకు భయపెడుతున్నాయా అని ప్రశ్నించారు. ఏడాది కాలేయం సుమారు 44వేల మంది ఇజ్రాయిల్ దాడిలో బలయ్యారని, ఆస్తులు పూర్తిగా ద్వంసమయ్యాయని అన్నారు. సామ్రాజ్యవాద శక్తుల అండతో తమ భూభాగాన్ని ఆక్రమించి వందేళ్లుగా చిత్రహింసలకు గురిచేస్తున్న ఇజ్రాయిల్ అమానుష చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతున్న పాలస్తీనా ప్రజలకు అండగా నిలబడాల్సిన అవసరం ఉందని అన్నారు. పాలస్తీనాపై జరుగుతున్న మారణహెూమంపై కేంద్రం స్పష్టమైన ప్రకటన చేసి వారికి అండగా నిలబడాలని డిమాండ్ చేశారు. అంతర్జీతీయ సంస్థలు, ప్రపంచదేశాలు స్పందించి పాలస్తీనాలో శాంతిని నెలకొల్పి వారికి స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించాలని కోరారు. సలిగంటి శ్రీనివాస్, లిక్కి బాలరాజు, కందగట్ల సురేందర్, నిమ్మల రాంబాబు, ఉమర్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, పూర్ణచందర్ రావు, వాసిరెడ్డి మురళి, రత్నకుమారి, ఫహీమ్, మాచర్ల శ్రీనివాస్, నూనావత్ గోవిందు, నేరెళ్ల రమేష్, యూసుఫ్, ధర్మరాజు, సత్యనారాయణాచారి, బోయిన విజయ్ కుమార్, భూక్యా శ్రీనివాస్, సిపిఎం నాయకులు లిక్కి బాలరాజు, భూక్యా రమేష్, అన్నవరపు సత్యనారాయణ, నాగేశ్వర్రావు, వీరన్న, లక్ష్మి, రేపాకులా శ్రీనివాస్, బాలకృష్ణ, రఘు, ఎమ్మెల్ పార్టీల నాయకులు భూక్యా కిషన్, సర్ప కృష్ణ, సాంబ, బానోత్ శివం, గణేష్, పి లక్ష్మణ్, చంద్రశేఖర్, రామకృష్ణ, కుంజా కృష్ణ, మల్లికార్జునరావు పాల్గొన్నారు

# స్వామి సన్నిధిలో ఘనంగా ఏకాదశ రుద్రాభిషేకం

- శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంతో అమ్మవారి దర్శనం





**ఎర్రుపాలెం, నవభూమి, అక్టోబర్ 7:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన స్వయంభు జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో దసరా పండుగను పురస్క రించుకొని జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రో త్సవములలో భాగంగా సోమవారం స్వామి వారి సన్నిధిలోని శివాలయం లో ఆలయ అర్చకులు మార్తీ రమణబాబు ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో మేదపండితులు ఏకాదశ రుద్రాభిషేక కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవి శరన్న వరాత్రోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం 5 గంటల నుండి వేద పండితుల ఆధ్వర్యం లో నిత్య పూజకార్య క్రమములు, హెూమములు నిర్వ హించారు. ఉదయం 10 గంటలనుండి శివాలయంలో ఏకాదశ రుద్రాభి షేకములు నిర్వహించారు.ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ ఈ నవరాత్రులలో ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో ఆలయాలను దర్శించి అమ్మవారిని పూజిస్తే అష్ట ఐశ్వర్యాలు,సర్వవిధ సౌభాగ్యాలు సిద్ధిస్తాయని అన్నారు. ఇతి బాధలు తొలగి అమ్మవారి కృప కటాక్షాలు మనపై ఉంటాయన్నారు. 11 గంటల నుండి నవగ్రహ హెూమం,గోపూజలు నిర్వహించారు. దుర్గాదేవి అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించారు. స్వామివారిని అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాద ములు అందించారు. స్వామివారిని దర్శించు కున్న భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయ ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,పర్యవేక్షకులు కే విజయ కుమారి,ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ,ముఖ్య అర్చకులు మురళీమోహన్ శర్మ దంపతులు, వేద పండితులు విజయకృష్ణ, అనంత శయనచార్యులు, వసంత శర్మ,సాయి అభిలాష్, అర్చకులు రాజీవ్ శర్మ, రఘురామ కృష్ణ శాస్త్రి, సుదర్శశాస్త్రి, రామకృష్ణ శాస్త్రి, చక్రధర్, సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# బతుకమ్మ దశ దిశ చాటే సంస్కృతి

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ బతుకమ్మ దశ దిశ చాటే సంస్కృతి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కేశంపేట మాజీ జెడ్పిటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అభివర్ణించారు. సోమవారం ఈ మేరకు షాద్నగర్ లో ఐసిడిఎస్ సిడిపిఓ నాగమణి ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ సంబరాలు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అతి పెద్ద పూల పండుగ బతుకమ్మ అని, ఆడపడుచులకు ఎంతో ఇష్టమైనటువంటి బొడ్డెమ్మ ఆటపాటలతో అలరిస్తారని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఊరువాడ పల్లె ప్రాంతాలలో బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తుంటారని వెల్లడించారు. ఈ సందర్భంగా మహిళా మణులందరికీ ఆమె బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన ధారావత్ వెన్నెల



**ఏనుకూరు, నవభూమి, అక్టోబర్ 7 :** మండల పరిధిలోని కోనయపాలెం గ్రామానికి చెందిన ధరావత్ వెన్నెల ఎంబిబిఎస్ లో ఫ్రీ సీట్ సాధించింది. తన తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు ధారావత్ నరసింహారావు తన చిన్నతనంలోనే చనిపోవడంతో తల్లి జ్యోతి కుమార్తెను ఎంతో కష్టపడి చదివించింది. మహబూబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించింది.చిన్ననాటి నుండి చదువులో ఎంతో చురుగ్గా రాణించేది,ఆ కష్టానికి ఫలితంగా ఈరోజు ఎంబీబీఎస్ సీటును వెన్నెల సాధించింది.ఆమెకు ఎంబీబీఎస్ సీటు రావడం పట్ల కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు,గ్రామస్తులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## దేవి నవరాత్రి సందర్భంగా రుద్రంపూర్ లో స్వర్ణ దుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు

### పూజా కార్యక్రమాలకు హాజరైన వనమా రాఘవ




**రుద్రంపూర్ అక్టోబర్ 7 నవభూమి:** దేవి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని రుద్రంపూర్ ఆటో స్టాండ్ వద్ద ఉన్న శ్రీ స్వర్ణ దుర్గ దేవి ఆలయంలో ఈరోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనమా రాఘవ హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రాఘవన్నను శాలువాతో సత్కరించారు. తన ప్రసంగంలో రాఘవ, రుద్రంపూర్ ప్రాంతానికి తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కన్ని, బడే రమేష్, రేశ్వంత్ ( చింటూ ), నాంపల్లి రమేష్, బిఆర్ఎస్ నాయకులు రాజేంద్రప్రసాద్, బాచి, గుమ్మడి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు

**కల్వకుర్తి,అక్టోబర్ 7,(నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):-** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో సోమవారం రోజు గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎముక శ్రీహరి నాయనమ్మ ఎముక బాలమ్మ అనారోగ్యంతో మరణించింది.మృతి చెందిన విషయంతెలుసుకున్నమాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి,మృతురాలి కుమారులు దశరథం, భగవంతు లకు 3000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు.మృతురాలి కుటుంబానికి అన్నివిధాలా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,దేవాలయ చైర్మేన్ కొమ్మ గోని రవి గౌడ్, మాజీ వార్డు మెంబర్లు బాల్ జంగయ్య,సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు మహేందర్, కుర్వ సంఘం అధ్యక్షుడు చిక్కొండ బీరయ్య,నాయకులు డొక్కా జంగయ్య,ఎముక రాము,కుమ్మరి శ్రీరాములు, చిక్కొండ శ్రీశైలం, తాడెం ఆంజనేయులు, తోటపల్లి నరసింహ, మదన శ్రీను, రాచకొండ నరసింహ, కంటే చెన్నయ్య, గుమ్మక్కొండ ప్రభాకర్ పాల్గొన్నారు



# విదేశీ కంపెనీలతో సింగరేణి ఉమ్మడి భాగస్వామ్యం

- నూతన రంగాల్లోకి ప్రవేశం
- సింగరేణి ఖాళీ ప్రదేశాల్లో ఇకపై గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు
- సింగరేణి ప్రాంతాల్లో నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు
- సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు
- దసరా సందర్భంగా అన్ని గనుల్లో విందు, ఉత్పాదకత పెంపుదలపై అవగాహన, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- సింగరేణి ఉద్యోగులకు రూ.796 కోట్ల లాభాల వాటా పంపిణీ
- లాభాల వాటా, దీపావళి బోనస్‌లు, పండుగ అడ్వాన్స్‌లు కలిపి రూ.1261 కోట్ల చెల్లింపు, సింగరేణి చరిత్రలోనే ఇదే అత్యధికం



**కొత్తగూడెం అక్టోబర్ 7 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సాధిస్తున్న లాభాల్లో కొంత శాతం పక్కన పెట్టి కంపెనీ భవిష్యత్తు కోసం, బహుముఖ వ్యాపార విస్తరణ కోసం ఖర్చు చేయనున్నామని, కేవలం బొగ్గు మాత్రమే కాకుండా ఇతర ఖనిజ పరిశ్రమల్లోకి కూడా సింగరేణి విస్తరణకు కృషి చేస్తున్నామని, సింగరేణిని అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్ లో సోమవారం ఉదయం ఆయన సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెక్కుల్ని పంపిణీ చేసిన అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వరంగ సంస్థలను కాపాడటం తమ ధ్యేయం అన్నారు. వచ్చిన లాభాల్లో కొంత శాతం సంస్థ కొత్త గనులు ప్రారంభించడానికి, కొత్త వ్యాపారాలు చేపట్టడానికి వినియోగిస్తున్నామన్నారు. సింగరేణి అభివృద్ధిలో తమ వంతుగా విశేషమైన సేవ చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సేవలను గుర్తిస్తూ తొలిసారిగా లాభాల నుండి ఒక్కొకరికి రూ.5 వేల రూపాయలు చెల్లిస్తున్నామన్నారు. సింగరేణి కార్మికులకు లాభాల వాటా కింద సగటున ఒక్కో కార్మికుడికి 1.90 లక్షల చొప్పున 796 కోట్ల రూపాయలను, దీపావళి బోనస్ కింద ఒక్కో కార్మికుడికి రూ.93,750 చొప్పున రూ.375కోట్లను, దసరా పండుగ అడ్వాన్స్ కింద ఒక్కో కార్మికుడికి రూ.25 వేల చొప్పున 90 కోట్ల రూపాయలను కలిపి కంపెనీ ఈ నెలలో రూ.1261 కోట్ల ను చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ నెల 3 వ తేదీన పండుగ అడ్వాన్స్ ను లాభాల వాటా కింద రూ. 796 కోట్లను చెల్లించినట్లు పేర్కొన్నారు. దీపావళి బోనస్ ను పండుగకు ముందు సింగరేణి చెల్లిస్తుందన్నారు.

రానున్న కాలంలో బొగ్గు నిల్వలు తగ్గిపోవడంతో పాటు బొగ్గుతో నడిచే థర్మల్ విద్యుత్ కేంద్రాలపై పర్యావరణహిత ఆంక్షలు కూడా ఉంటాయి, సింగరేణి తన మనుగడ కొనసాగించడం కోసం లిథియం వంటి ఇతర పరిశ్రమలలోకి అడుగు పెట్టబోతోందని, థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు ఇంకా ఇతర గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తులను చేపట్టనున్నదని భట్టి వెల్లడించారు. కొన్ని విదేశీ కంపెనీలతో కలిసి ఉమ్మడి భాగస్వామ్యంతో అధునాతన ఉత్పత్తుల పరిశ్రమలు కూడా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. సింగరేణి ప్రాంతంలో ఉన్నవి ఖాళీ ప్రదేశాలు కావని,అవి భవిష్యత్తులో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లకు ఆవాసాలు కానున్నాయని ఇవే ఇకపై సింగరేణికి నిధులు సమకూర్చే ఆస్తులని తెలిపారు.

**దసరా సందర్భంగా ప్రతి గనిలో విందు- ఉత్పాదకతపై అవగాహన:**

సింగరేణి బాగా పనిచేస్తున్నప్పటికి బొగ్గు ఉత్పత్తి వ్యయం చాలా వరకు తగ్గించుకోవాలని అప్పుడే కంపెనీ కి భవిష్యత్తు ఉటుందన్నారు. బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కార్మికుల ఉత్పత్తి వ్యయం కన్నా కాంట్రాక్టు కార్మికుల ఉత్పత్తి వ్యయం చాలా తక్కువగా ఉందని, ఈ వ్యత్యాసాలను సవరించుకుంటే సింగరేణి సంస్థ మరింత ఎక్కువ లాభాలను, అభివృద్ధిని సాధించగలదన్నారు.

కార్మికులకు ఈ వాస్తవాలు వివరించడం కోసం దసరాకు ముందు 11వ తేదీన అన్ని గనుల్లో కంపెనీ ఖర్చుతో పెద్ద ఎత్తున విందు ఏర్పాటు చేయాలని అదే కార్యక్రమంలో కార్మికులకు సంస్థ వాస్తవ పరిస్థితుల్ని ఉత్పత్తి వ్యయం తగ్గింపు, భవిష్యత్తు వ్యాపార విస్తరణ చర్యల గురుంచి దృశ్య రూపంలో వివరించాలని తెలిపారు.

సింగరేణి అభివృద్ధికి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. కొత్త గనుల కోసం కేంద్రబొగ్గు శాఖ వారితో మాట్లాడానని, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించానని, సింగరేణి ప్రాంతం నుంచి ఒక్క గని కూడా ఇతరులకు పోకుండా



చూసే బాధ్యత ఈ ప్రభుత్వానిదే అని హర్షధ్వనుల మధ్య ప్రకటించారు. సంక్షేమం కోసం ఖర్చు విషయంలో ఎటువంటి ఆంక్షలు ఉండవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని పేర్కొన్నారని. త్వరలోనే సింగరేణి వ్యాప్తంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్ప బోతున్నామని, అలాగే సింగరేణి ప్రాంతంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రిటైర్డ్ కార్మికుల వైద్యం కు రూ 10 లక్షలు పరిమితి ప్రస్తుతం అమలు జరుపుతున్న సీ.పీఆర్ఎంఎస్ వైద్య సేవల పరిమితిని 8 లక్షల రూపాయలను 10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. వారి సొంత గృహాలకు స్థలాలు కేటాయింపుపై త్వరలో వివరాలు సేకరించి చర్చిస్తామన్నారు. రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంపుదలపై కూడా ఆలోచిస్తామని, తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార,రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నప్పటికీ తమ ప్రాంతంలో హైదరాబాద్ తరహా అత్యుత్తమ స్థాయి విద్యను అందించే పాఠశాలలు ఏర్పాటు చేయాలని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేసి కార్మికులకే కాక ఇతరులకు కూడా విద్య, వైద్య సేవలు అందించాలన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని తమ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే ఏర్పాటు చేశామని, ఇక ముందు కూడా కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేస్తామన్నారు. తొలిసారిగా కాంట్రాక్టు కార్మికులను గుర్తించి వారికి బోనస్ ను అందిస్తున్నామని ఇది ఇకపై కొనసాగు తుందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ స్వాగతోపాన్యాసం చేశారు. కార్యక్రమంలో ఇంకా సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు కూనమనేని సాంబశివరావు, గడ్డం వినోద్, గడ్డం వివేక్ వెంకటస్వామి, ప్రేమ్ సాగర్ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కోరం కనకయ్య, డాక్టర్ మట్టా రాగమయి, గండ్ర సత్యనారాయణ రావు, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య కార్మిక సంఘం (ఐఎన్ టి యు సి) సెక్రెటరీ జనరల్, కనీస వేతనాల అమలు కమిటీ ఛైర్మన్ బి.జనక్ ప్రసాద్, తదితరులు ప్రసంగిస్తూ సింగరేణి కార్మిక సంక్షేమానికి, సమీప గ్రామాల అభివృద్ధికి రిటైర్డ్ కార్మికుల సమస్యలపై పలు సూచనలు చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఎస్.డి.ఎల్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఆసం శ్రీనివాస్ 304 రోజులు పని చేసి రూ. 3 లక్షల 24 వేల 150 రూపాయల లాభాల వాటాను పొంది సింగరేణి టాపర్ గా నిలిచాడు. ఆ తర్వాత కార్మికులు జెస్సి రాజ్ రూ. 3 లక్షల పదివేలు, ఎ.శ్రీనివాస్ రూ.3 లక్షలు, ఎం.తిరుపతి రూ.3 లక్షల రూపాయల లాభాల వాటా పొందారు. అలాగే కొందరు కాంట్రాక్టు కార్మికులకు కూడా ఈ సందర్భంగా రూ అయిదు వేల బోనస్ చెక్కులను పంపిణీ చేశారు.

## పోలీసుల ఆధ్వర్యంలో హెల్మెట్ డ్రైవ్



**టేకులపల్లి అక్టోబర్ 7 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లిలో సీఐ సురేష్, ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో సోమవారం హెల్మెట్ డ్రైవ్ చేపట్టి హెల్మెట్ లేకుండా మోటార్ సైకిల్స్ నడుపుతున్న పలువురికి కౌన్సిలింగ్ చేసి, అనుగుణంగా మోటార్ వెహికిల్ యాక్ట్ ప్రకారం ఫైన్స్ వేసారు. హెల్మెట్ ధరించడం వలన ఆక్సిడెంట్ జరిగినపుడు ప్రాణాపాయం నుండి బయట పడొచ్చని చెప్పడం జరిగింది.

## పశువుల అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు



**టేకులపల్లి అక్టోబర్ 7 నవభూమి ప్రతినిధి:** హైదరాబాద్ కి చెందిన మోహిన్ అనే వ్యక్తి కొరకు మహమ్మద్ వాజిద్ అనే వ్యక్తి మొరంపల్లి బంజర నుండి 14 ఎద్దులను మిని గూడ్స్ వాహనంలో కబేలాకి తరలిస్తుండగా టేకులపల్లి పోలీస్ స్టేషన్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా పట్టుకోవడం జరిగింది. ఎద్దులను పాల్వంచ గోశాలకు తరలించి, కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ సురేష్ పేర్కొన్నారు.

## దివ్యాంగుల ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు




**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 7 :** దివ్యాంగుల సేవ ఆశ్రమంలో వారి ఆశ్వీర వచనాలతో పేదల నేస్తం సమక్షంలో చిన్నారి పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. సత్తుపల్లి సిద్ధారం రోడ్ లో స్వర్ణిక దివ్యాంగుల సేవా ఆశ్రమంలో నరేష్, నాగలక్ష్మి దంపతుల కుమార్తె కేషిత మొదటి పుట్టినరోజు వేడుక ను సోమవారం జరుపుకున్నారు. కేక్ కటింగ్ చేసి, స్వీట్స్, ఫ్రూట్స్ దివ్యాంగులకు అందించారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు . పేదల నేస్తం పాలడుగు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, నిరుపేదలు దివ్యాంగుల ఆశీర్వచనాల మధ్య పుట్టినరోజు వేడుక జరపటం ఆదర్శనీయమన్నారు. కుటుంబ సభ్యులను అభినందించారు. ఆశ్రమ వ్యవస్థాపకులు రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దివ్యాంగుల పట్ల కృతజ్ఞతా భావంతో ఉండాలన్నారు. వారికి చేయూత నివ్వాలన్నారు. కార్యక్రమంలో యశ్వీక,లక్ష్మణరావు,కృష్ణకుమారి, లోక్షిత్, భవిష్య ప్రజ్ఞ ఆశ్రమ వాసులు బాజీ బాబా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ జీవీ మాల్

- మణుగూరులో ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం
- సందడి చేసిన సినీ నటి అనసూయ

**మణుగూరు అక్టోబర్ 7 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలానికి ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ జీవీ మాల్ వచ్చేసింది. సోమవారం షాపింగ్ మాల్ ప్రారంభానికి జీవీ మాల్ యాజమాన్యం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. షాపింగ్ మాల్ ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేశారు. అనంతరం జీవీ మాల్ యాజమాన్యం, మండలంలోని పలు వ్యాపారస్థులు ఎమ్మెల్యే పాయంకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ పెద్ద పెద్ద సీటీలకే పరిమితమైన జీవీ మాల్ ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతానికి వచ్చినందుకు, ఏజెన్సీ ప్రాంతాన్ని గుర్తించి జీవీ మాల్ ప్రారంభించినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. మరో వారం రోజుల్లో దసరా పండుగ వస్తున్న సందర్భంగా మండల ప్రజలే కాక చుట్టూ ప్రక్కల ఉన్న ప్రజలు కూడా ఈ జీవీ మాల్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. అనంతరం సినీ నటి అనసూయ జీవీ మాల్ ను రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తర్వాత సినీ నటి అనసూయ మీడియాతో మాట్లాడుతూ జీవి మాల్ లాంటి సంస్థలు గ్రామీణ ప్రాంతాల్లోకి తీసుకురావటం యాజమాన్యం తీసుకున్న మంచి నిర్ణయం అని ఇక్కడ ప్రజలు కొత్తగూడెం, ఖమ్మం వెళ్లి షాపింగ్ చేసేది లేకుండా మీ ప్రాంతంలోనే జీవి మాల్ ప్రారంభించడం సంతోషమని అన్నారు. అనంతరం అభిమానులతో సందడి చేసి పలు రకాల వస్త్రాల గురించి అభిమానులకు వివరించింది. తక్కువ ధరకే అందమైన చీరలు వస్తున్నాయని మహిళలకు తెలిపారు. ఆలస్యం చేయకుండా కుటుంబ సమేతంగా వచ్చి షాపింగ్ చేయాలని తెలియజేశారు. అనంతరం జీవీ మాల్ ప్రారంభానికి, సినీ నటి అనసూయను చూడటానికి ప్రజలు భారీ ఎత్తున వచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలోకి జీవీ మాల్ వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉన్నదని ప్రజలంటున్నారు. మండల సబ్ డివిజన్ డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆదేశాలతో సీఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జీవీ మాల్ అధినేత ఉమామహేశ్వరరావు, వ్యాపారస్తులు దోసపాటి వెంకటేశ్వర్లు, పోశం సత్యనారాయణ, గోల్డ్ షాప్ యజమాని దుగ్గి సతీష్ కుమార్, దండ రాధాకృష్ణ, దొబ్బల వెంకటప్పయ్య, మండల అధ్యక్షుడు పీరాణాకి నవీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు















# అర్హులైన పేదలందరికీ ఇల్లు మంజూరు చేయాలి: సిపిఎం

**బోనకల్, నవభూమి, అక్టోబర్ 07:** మండల పరిధిలోని 22 గ్రామాలలో అర్హులైన పేదలందరికీ పక్క గృహాలు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో సోమవారం ఎంపీడీవో వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రికి వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ మంజూరు చేసిన ఇళ్లతో పాటు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామానికి 10 నుంచి 15 ఇళ్లను మంజూరు చేసిందని, కానీ ఆ ఇళ్లను కూడా అర్హులైన వారికి కాకుండా కేవలం ఆ పార్టీ కార్యకర్తలకే మంజూరు చేసిందన్నారు. దీనివలన అనేకమంది పేదలు ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామసభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయటం వలన పేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. గత పది ఏళ్లుగా ప్రభుత్వం పక్కా గృహాలు మంజూరు చేయకపోవడం వలన ఈ 10 ఏళ్లలో అనేక కుటుంబాలు పెరిగాయని, ఒకే ఇంటిలో రెండు, మూడు కుటుంబాలు ఉంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వము



లాగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారికే ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, పెద్దపోలు కోటేశ్వరరావు, సిపిఎం పెద్ద బీరువాలు గ్రామ శాఖ కార్యదర్శులు చింతలచెరువు రమేష్, పెద్దపోలు రామారావు, ఇల్లు లేని పేదలు కోనంగి శ్రీను షేక్ అల్లా భాష, గంగదేవుల మల్లేశ్వరి, చట్టు నాగేశ్వరరావు, కుక్కల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పాత పాల్వంచలో అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల దంపతులు





**పాల్వంచ అక్టోబర్ 7 నవభూమి ప్రతినిధి:** శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సోమవారం పాత పాల్వంచ గడియకట్ట లోని శ్రీ మైసమ్మతల్లి దేవాలయంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల దంపతులు పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకిలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పాత పాల్వంచ పురవీధుల్లో ఊరేగించారు. రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి అమ్మవారి పల్లకి మోశారు. పూజారులు పురాణం సుమన్ కుమార్ శర్మ, పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయం ఉత్సవ బాధ్యులు మసనం శరత్, వంగా రమేష్, కోసూరి కిరణ్ కుమార్, మల్లేష్, కరుకుల సతీష్, పాశం నాసరయ్య, మాలోత్ కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో 50 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత




**చొప్పదండి, అక్టోబర్ 7(నవభూమి):** చొప్పదండికి చెందిన ఎలిగేటి నాగరాజు, పబ్బ శ్రీనివాస్, బొల్లం జగదీష్ అక్రమంగా నిల్వ ఉంచిన 50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సోమవారం కరీంనగర్ టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. పి డీఎస్ బియ్యాన్ని లబ్దిదారులనుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి అక్రమంగా ఎక్కువ ధరకు విక్రయించుటకు నిల్వ ఉంచారని పోలీసులు పేర్కొన్నారు. బియ్యాన్ని మంచిర్యాలకు తరలించడానికి బొలెరో పికప్ వాహనంలో లోడ్ చేసారు. సమాచారాన్ని అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి వారి దగ్గర నుంచి 50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని వాహనంతో సహా స్వాధీనం చేసుకున్నారు. వాహన డ్రైవర్ దాసరి నవీన్ పై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఆశాదీప్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కల్వకుర్తి,అక్టోబర్ 7, (నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి) :-** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాత గ్రామపంచాయతీ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆషా దీఫ్ రెడ్డి 30వ పుట్టినరోజు కార్యక్రమాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం వారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కార్యకర్తలకు వెన్నంటే ఉంటూ వారి మనోధైర్యాన్ని పెంచుతూ అందరిలో జోష్ నింపుతున్న కాంగ్రెస్

# మనుధర్మానికి వ్యతిరేకంగా మహిళలు పోరాడాలి





**టేకులపల్లి అక్టోబర్ 7 నవభూమి ప్రతినిధి:** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత దేశంలో మతోన్మాదం ముసుగులో మనుధర్మాన్ని తిరిగి తీసుకురావడం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నదని, ఈ తరుణంలో మహిళలు సంఘటితంగా మనుధర్మానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్తీ సుభద్ర, కల్తీ కోటమ్మ విజ్ఞప్తి చేశారు. ప్రగశీలా మహిళా సంఘం టేకులపల్లి మండల స్థాయి సదస్సు టేకులపల్లిలో పూసమ్ రుక్కమ్మ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టాలని, ప్రభుత్వం తీసుకొస్తున్న మను ధర్మానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. మహిళల హక్కులు, మహిళా రిజర్వేషన్ల కోసం, కుటుంబ వేధింపులు, వరకట్న వేధింపులు మహిళలపై అత్యాచారాలపై మహిళలు సంఘటితంగా ఉద్యమించినప్పుడు మాత్రమే మహిళలకు రక్షణని అన్నారు. ప్రభుత్వాలు మహిళపై జరుగుతున్న అనేక రకాల వేధింపులు అరికట్టడంలో వైఫల్యం చెందాయని అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని విభాగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని, స్త్రీ పురుష అసమానతలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ నాయకులు పాయం అరుణ, మీసం రాజేశ్వరి, చింత ఈశ్వరి, దుబాకుల లత, పూస%శీ% రుక్కమ్మ, రాయిండ్ల రాణి, సువర్ణపాక కృష్ణవేణి, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు ఎట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి దోర్నాల చేసిన కృషి అనిర్వచనీయం

- రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల
- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, దోర్నాలలను సన్మానించిన కొత్వాల





**పాల్వంచ అక్టోబర్ 7 నవభూమి ప్రతినిధి:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సీనియర్ నాయకులు దోర్నాల పాపారావు చేస్తున్న కృషి అనిర్వచనీయ, అంకితభావంతో పనిచేస్తున్నారని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం రాత్రి కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలం, ఎదురుగడ్డ లో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ స్వగృహంలో హీరాలాల్ నాయకత్వంలో దోర్నాల అనుచరులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, దోర్నాల అనుచరులు కాంగ్రెస్ పార్టీకి దోర్నాల చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వలనే అభివృద్ధి సాధ్యమన్నారు. నిత్యం ప్రజాసేవలో వుండే వారికి ఎప్పుడు ప్రజల్లో సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. గత 50 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్నారు కాబట్టే దోర్నాల ను అందరు అభిమానిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంచర్ల చంద్రశేఖర్, కోనేరు చిన్ని, నాగ సీతారాములు, ఏనుగుల అర్జునరావు, జలీల్, చెన్నమల్లు, గిడ్ల పరంజ్యోతి, మాలోత్ కోటి నాయక్, భట్టు మురళి, జనార్దన్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, జుంకిలాల్, భూక్యా రాంబాబు, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణన్ కమిషన్ పదవీకాలం పొడిగించాలి

- మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా

**పాల్వంచ అక్టోబర్ 7 నవభూమి ప్రతినిధి:** దళిత ముస్లింలకు, దళిత క్రిస్టియన్లకు వారి స్థితిగతులను అధ్యయనం చేసి, ఎస్సీ హోదా కల్పించడానికి ఏర్పాటు చేసిన జస్టిస్ బాలకృష్ణన్ కమీషన్ పదవి కాలాన్ని మరో రెండేళ్ల పాటు పొడిగించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో కేంద్రాన్ని కోరారు. 1950 ప్రెసిడెన్సీయల్ ఆర్డర్ ద్వారా హిందూ మతంలోని దళితులకు ఎస్సీ హోదా, 1956లో సిక్కులకు, 1990లో బుద్ధిస్టులు ఎస్సీ హోదా కలిగి ఉండగా, వీరి కంటే ముస్లింలు, క్రైస్తవులు వెనుకబడి ఉన్నారని, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో బీసీ – ఈ లో కొన్ని జన సముదాయాలు ఎస్సీ హోదాలను కలిగి ఉన్నారని గుర్తు చేశారు. ముస్లింలు, క్రైస్తవులను సైతం ఎస్సీ హోదా కల్పించాలని, కొంతమంది సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో సుప్రీంకోర్టు కమీషన్ వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దాంతో కేంద్ర ప్రభుత్వం కమీషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్ 1952, సెక్షన్ 3 ప్రకారం కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి, సుప్రీంకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె ఎన్ బాలకృష్ణన్ నేతృత్వంలో కమీషన్ ఏర్పాటు చేసిందన్నారు. ఆ కమీషన్ వేసి (అక్టోబర్ –06) నాటికి రెండు సంవత్సరాలు గడిచినను కమీషన్ కు కేంద్ర ప్రభుత్వం నేటి వరకు కార్యాలయాన్ని ఏర్పాటు చేయలేదని, దీని కారణంగా విచారణ పూర్తి స్థాయిలో జరగనందున ఆ కమీషన్ గడువు పెంచి దేశవ్యాప్తంగా పూర్తి స్థాయిలో అధ్యాయనం చేసి దళిత ముస్లింలకు, దళిత క్రిస్టియన్ లకు ఎస్సీ హోదా కల్పించేలా తగు చొరవ చూపాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎండీ యాకూబ్ పాషా కోరారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### నాటి ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు



**కొత్తగూడెం అక్టోబర్ 7 నవభూమి ప్రతినిధి:** స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ... అప్యాయతలు, అనురాగాలు మర్చిపోతున్న ఈ రోజుల్లో స్నేహానికి విలువ నిచ్చి 14 ఏళ్లకు తిరిగి పూర్వ విద్యార్థులు కలుసుకున్న మహోన్నత ఘటన సోమవారం చుంచుపల్లి మండలం పెనుగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చోటు చేసుకుంది. పెనగడపా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009- 2010 సంవత్సరానికి చెందిన పదో తర గతి పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి స్మృతులు నెమరేసుకున్నారు. ఒకరినొకరు పలుకరించుకుంటూ ఉద్వేగానికి లోనైనారు. పాఠశాల ఆవరణలో తిరుగుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాడు విద్య నేర్పిన గురువులు హాషం, చలపతి , విజయలక్ష్మి మహేశ్వరి, శాంత కుమారి సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో పోక్కిలి నారాయణ రావు, పొనుగోటి శివ, శ్రీను,మహేష్, ప్రవీణ్, శ్వేత, నవ్య, విజయాలక్ష్మి తదితరులు ఉన్నారు

## సామాన్యుడికి దఢ పుట్టిస్తున్న కూరగాయల ధరలు: ఏకంగా వంద రూపాయిలు చేరువలో



**ములకలపల్లి అక్టోబర్ 7 నవభూమి:** అకాల వర్షాల వలన మార్కెట్లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి.దీంతో సామాన్య పేద,మధ్య తరగతి ప్రజలపై పెను భారం పడుతోంది. వారి స్తోమతలో కూరగాయలు కొనలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు సైతం విపరీతంగా పెరగడంతో పూట గడవని స్థితిలో ఉన్నారు. ఇప్పుడు కూరగాయాల ధరలు పెరగడంతో జనాలు ఒక్కసారిగా మండిపడుతున్నారు. కొంత మంది సామాన్య ప్రజలు కూరగాయాలు కొనేందుకు ధైర్యం రాక ఉట్టిచేతులతో ఇంటి దారి పడుతున్నారు.ధరలు ఎప్పుడు తగ్గుతాయా? అని ఆశగా ఎదురుచూస్తున్నారు. వర్షాల వలన దిగుబడి తగ్గడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ క్రమంలో కూరగాయాల ధరలు ఏకంగా వంద రూపాయిలు లకు చేరువలో ఉన్నాయి. ఇప్పటికే టమోటా వంద రూపాయలు పలుకుతోంది. గత వారం ఉల్లి కేజీ అరవై రూపాయిలు ఉండగా ఇప్పుడు ఏనబై రూపాయిలు లకు చేరింది. టమోటా గతవారం కేజీ యాబై రూపాయిలు నుంచి అరవై మధ్యలో ఉండగా ఇప్పుడు వంద రూపాయిలు పలుకుతుండటంతో ప్రజలు మండిపడుతున్నారు. దసరా పండుగ నాటికి అన్ని కూరగాయాలు వంద రూపాయిలు చేరొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి

## జోగినిలచే భవాని బోనం ఊరేగింపు

**చొప్పదండి, అక్టోబర్ 7(నవభూమి):** చొప్పదండి అయ్యప్ప దేవాలయం నుండి జోగినిలచే భవాని బోనం ఊరేగింపును సోమవారం మున్సిపల్ చైర్మన్ నీరజ ,ఎస్సై అనూష ప్రారంభించారు. సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభమైన ఊరేగింపు పోలీస్ స్టేషన్, వివేకానంద విగ్రహం మీదుగా తిరిగి అయ్యప్ప ఆలయానికి చేరుకుంది. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, దుర్గ దీక్ష స్వాములు పాల్గొన్నారు.

# ఆపాత మధురానుభూతులు

- ఉపాధ్యాయుల అంటే ఎంతో గౌరవం
- పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక





**మణుగూరు అక్టోబర్ 7 నవభూమి ప్రతినిధి:** మణుగూరు 2004 - 2005 పదవ తరగతి బ్యాచ్ అరుణోదయ విద్యాలయం(శ్రీవిద్య) పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుల ఆదివారం అపూర్వ ఆత్మీయ కలయిక జరిగింది మణుగూరు వేణు రెస్టారెంట్ మీటింగ్ హాల్లో దాదాపు 20 సంవత్సరాల తరువాత పూర్వ అపూర్వ కలయిక జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల అనుభవాలను పంచుకున్నారు. ఆనాడు ఉపాధ్యాయులంటే భక్తి అభిమానం మెండుగా ఉండేదని విద్యార్థులు తమ అనుభవాలను ఉపాధ్యాయులతో పంచుకున్నారు వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆనాటి విద్యార్థులు నేటికీ మీరంటే మాకు అభిమానం ఎక్కువగా ఉందని చాటి చెప్పుకున్నారు. ఇప్పటికి భయపడుతూనే ఉంటామని అన్నారు నేటి ఆధునిక కాలంలో ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య సరైన అవగాహన లేదన్నారు. టెక్నాలజీ విపరీతంగా విద్యార్థులను ప్రభావం చేసి ఉపాధ్యాయుల విద్యార్థుల మధ్య ఉన్న ఆత్మాభిమానాన్ని లేకుండా చేసింది అన్నారు. ముఖ్య అతిథులుగా ఆనాటి పాఠశాల కరస్పాండెంట్ తుళ్లూరు బ్రహ్మయ్య హాజరయ్యారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు పసునూరి శ్రీనివాస్, హెచ్ఎం రమణ, తెలుగు ఉపాధ్యాయుడు శ్రీనివాస దంపతులు హాజరై ఉత్సాహంతో గత అనుభవాలను పంచుకొని సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రమేష్, వెంకటేష్, మణికంఠ, నరేష్, నాగశ్రీ, మానస, సుజాత, సుష్మ, రాధిక, సౌజన్య తదితరులు పాల్గొన్నారు

## కోటమైసమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ

**కారేపల్లి,నవభూమి అక్టోబర్ 7:** మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి లోని శ్రీకోటమైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఈనెల 12వ తేది నుంచి 5 రోజుల పాటు నిర్వహించే కోటమైసమ్మ తల్లి జాతర కు ఏర్పాట్లనుఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి సోమవారం పరిశీలించారు. దేవదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ జాతరకు వేలాది మంది భక్తులు హాజరవుతారు. కోటమైసమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకోవటంతో పాటు భక్తులు జాతరలో ఏర్పాటు చేసిన వినోదాత్మక కార్యక్రమాలలో పాల్గంటారు. జాతర కు కారేపల్లి, ఇల్లందు, సీతారాంపురం మూడు మార్గాల ద్వారా భక్తులు జాతరకు కదిలి వస్తుంటారు. ఈసందర్భంగా వాహనాల రద్దీతో ప్రతి ఏటా ట్రాఫిక్‌కు అంతరాయం కల్గుతుంది. దీనిపై ఏసీపీ సమీక్షించారు. జాతరలో దుకాణాల ఏర్పాట్లు వినోద సాధనాల ఏర్పాట్లపై ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఈవో కొండకింది వేణుగోపాలా చార్యులు తో చర్చించారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయటం జరుగుతుందని ఏసీపీ తెలిపారు. జాతరలో వాహనాల పార్కింగ్‌కు అల్యాతండా వద్ద 5 చోట్ల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఏసీపీ వెంట సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్.రాజారాం, ఆలయ సిబ్బంది పగడాల మోహన్ కృష్ణ, పర్సా సాయి తదితరులు ఉన్నారు.



## తాపీమేస్త్రీ మహబూబ్ అలీ మృతి

**కారేపల్లి, నవభూమి, అక్టోబర్ 7:** తాపీ మేస్త్రీ మహబూబ్ అలీ సోమవారం మృతి చెందాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన పరిస్థితి విషమించి మృతి చెందాడు. మహబూబ్ అలీ మృత దేహాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్ నివాళ్లు అర్పించారు. మృతునికి కుటుంబానికి వీరప్రతాప్ ఆర్థిక సాయం చేసారు. మేస్త్రీ మృతికి నివాళ్లు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్‌పాష, నాయకులు ఎండీ.హనీఫ్, తాజుద్దీన్,షఫీ, ఆదెర్ల రాములు ,సయ్యాజ్ అజ్మద్ పాల్గొన్నారు.



## నాగర్ కర్నూల్ జిల్లాలో చేప పిల్లల పంపిణీ ప్రారంభం

- ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం
- పాలెం, సింగోటం, రిజర్వాయర్లో ప్రారంభం





**నాగర్ కర్నూల్,అక్టోబర్ 7,(నవభూమి న్యూస్ ప్రతినిధి):-** నాగర్ కర్నూల్ డి ఎఫ్ సి ఎస్ అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు మాట్లాడుతూ,జిల్లాలో 1448 చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు ఉన్నాయి.ఇందులో నోటిఫైడ్ చెరువులలో 80-100 సైజు చాప పిల్లలు వదులుతారు 35-40 సైజు చేప పిల్లలు కుంటలలో చిన్న చిన్న చెరువులలో వదులుతారు సొసైటీ సభ్యులు అందరూ చేప పిల్లలు యాక్టివ్ గా ఉన్నాయా లేదా,పుండ్లు జబ్బులు గాని ఉంటే,ఒకటికి రెండుసార్లు సరి చూసుకొని క్వాలిటీ క్వాంటిటీ కరెక్ట్ గా ఉందో లేదో చెక్ చేసుకొని వదులుకోవాలి,మీకు ఏమైనా అనుమానం వస్తే నిర్మొహమాటంగా